www.aksharadarbar.com
బుధవారం 25, సెప్టెంబర్ 2024

అక్షర దర్బార్
voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక : 198 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

శివ..శివా..!

- మూడింటికి అనుమతులు.. నడిచేవి ఎనిమిది !
- అరకొర వసతులు.. అడ్డగోలు అడ్మిషన్లు !
- ఇష్టారాజ్యంగా జూనియర్ కాలేజీల నిర్వహణ
- తప్పుడు ప్రకటనలతో ఊదరగొడుతూ
- విద్యార్థులు, తల్లిందండ్రులకు కుచ్చుటోపీ..
- స్పెషల్ బ్యాచ్‌ల పేరుతో లక్షల్లో ప్రత్యేక ఫీజులు ..
- నగరంలో శివాని జూనియర్ కళాశాల యాజమాన్యం లీలలు ..
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు
- పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న క్యాంపస్‌లపై

రేపటి నుంచి వరుస కథనాలు..

హన్మకొండలోని శివాని జూనియర్ కళాశాల యాజమాన్యం అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండాపోతోంది. ప్రభుత్వ నిబంధనలకు పాతరేసి యథేచ్ఛగా విద్యావ్యాపారం కొనసాగిస్తున్నది. విద్యాశాఖ నుంచి మూడు బ్రాంచ్‌లకు పర్మిషన్ తీసుకుని ఏకంగా ఎనిమిది క్యాంపస్‌లు ఏర్పాటు చేసి అడ్డగోలుగా సొమ్ము చేసుకుంటోందని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. విద్యార్థులను, తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించి దోపిడీకి తెగబడుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్పెషల్ బ్యాచ్‌ల పేరుతో లక్షల్లో ప్రత్యేక ఫీజులు దండుకుంటున్నా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. సొంత ఇంటిని తలపించేలా వసతి సదుపాయాలంటూ ప్రకటనల్లో ఊదరగొడుతూ అద్దె భవనాల్లోని ఇరుకు గదుల్లో విద్యార్థులను ఇబ్బందుల పాలుచేస్తోందని విద్యార్థి నేతలు ఆరోపిస్తున్నారు. శివాని కళాశాలల ఆగడాలు గతంలో అనేకం వెలుగులోకి వచ్చినా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలులేవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన యాజమాన్యం యథేచ్ఛగా తన అక్రమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే నగరంలోని శివాని కళాశాలల అక్రమాలు, అనుమతుల్లేకుండా నిర్వహిస్తున్న క్యాంపస్‌ల చిట్టా అక్షరదర్బార్ చేతికి చిక్కింది. పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న క్యాంపస్‌లపై వరుస కథనాలు రేపటి నుంచి...

— అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

2 లో

పచ్చని అడవుల్లో ఇసుక మాఫియా బరితెగిస్తుండగా పట్టించుకునే నాథుడే కరువవడంతో ఇసుక స్మగ్లర్స్ రెచ్చిపోతున్నారు. విప్లవ ఉద్యమాలకు అడ్డాగా ఉండే గ్రీనరీ ప్లేసెస్ లోని పలిమెల ప్రాంతానికి కొందరు ఇసుక స్మగ్లర్లు చేరి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరును స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు. తప్పు చేస్తే ప్రశ్నించే ఈ ప్రాంతంలో ఇప్పుడెవరు ప్రశ్నించే వారే లేకపోవడంతో ఇసుక స్మగ్లర్లు చెలరేగుతుంటే... చూస్తూ సలాం కొట్టడం సంబంధిత అధికారుల వంతైందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఉమ్మడి మహదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో అందినకాడికి దోచుకుంటూ రాజ్యమేలుతున్న తీరుపై 'అక్షరదర్బార్' ముందే చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాటారం మండలంలో బుధవారం ఇసుక లారీల ఓవర్ లోడ్ బాగోతం బట్టబయలైన తీరు సర్వత్రా చర్చకు దారి తీసింది.

— అక్షర దర్బార్, కాటారం

- ఓవర్ లోడ్ తో ఉన్నాయని కాటారంలో ఇసుక లారీల పట్టివేత
- పాసింగ్ కంటే ఎక్కువగా ఉన్న ఇసుకను తొలగించిన డ్రైవర్లు
- పట్టుబడిన ఇసుక లారీలను వదిలేసిన తీరుపై విమర్శల వెల్లువ
- సీక్రెట్గా వేబ్రిడ్జి కాంటా తూకం
- క్వారీల్లో ఆగని ఎక్స్ ట్రా బకెట్ వ్యవహారం

అక్రమ దందాపై ముందే చెప్పిన 'అక్షరదర్బార్'

బరితెగింపు!

బట్టబయలైన ఫోర్త్ పిల్లర్ బాగోతం

2 లో

పౌర సేవలో ఆత్మకూరు, చిల్పూర్

పోలీస్ బెస్ట్

సర్వీస్ అవార్డు అందజేసిన డీజీపీ

నిప్పు కణిక ఐలమ్మ

- చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపాలన
- మహిళా విశ్వవిద్యాలయానికి వీర వనిత పేరు: మంత్రి సీతక్క
- ఏటూరునాగారంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

4 లో

నేను కాదు..

- భుజాలు తడుముకుంటున్న కార్యదర్శులు.
- కొందరు అందుబాటులో ఉండటం లేదని జనం మండిపాటు
- సమీక్ష సమావేశంలో కార్యదర్శుల తీరుపై ఎమ్మెల్యే అసహనం

వివరాలు 5వ పేజీలో..

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

బరితెగింపు!

బట్టబయలైన ఫోర్త్ పిల్లర్ బాగోతం

- ఓవర్ లోడ్ తో ఉన్నాయని కాటారంలో ఇసుక లారీల పట్టివేత
- పాసింగ్ కంటే ఎక్కువగా ఉన్న ఇసుకను తొలగించిన డ్రైవర్లు
- పట్టుబడిన ఇసుక లారీలను వదిలేసిన తీరుపై విమర్శల వెల్లువ
- సీక్రెట్గా వేబ్రిడ్జి కాంటా తూకం
- అక్రమ దందాపై ముందే చెప్పిన 'అక్షరదర్బార్'
- క్వారీల్లో ఆగని ఎక్స్ ట్రా బకెట్ వ్యవహారం

అక్షర దర్బార్, కాటారం : పచ్చని అడవుల్లో ఇసుక మాఫియా బరితెగిస్తుండగా పట్టించుకునే నాథుడే కరువవడంతో ఇసుక స్మగ్లర్స్ రెచ్చిపోతున్నారు. విప్లవ ఉద్యమాలకు అడ్డాగా ఉండే గ్రీనరీ ప్లేసెస్ లోని పలిమెల ప్రాంతానికి కొందరు ఇసుక స్మగ్లర్లు చేరి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరును స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు. తప్పు చేస్తే ప్రశ్నించే ఈ ప్రాంతంలో ఇప్పుడెవరు ప్రశ్నించే వారే లేకపోవడంతో ఇసుక స్మగ్లర్లు చెలరేగుతుంటే... చూస్తూ సలాం కొట్టడం సంబంధిత అధికారుల వంతైందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఉమ్మడి మహదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో అందినకాడికి దోచుకుంటూ రాజ్యమేలుతున్న తీరుపై 'అక్షరదర్బార్' ముందే చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాటారం మండలంలో బుధవారం ఇసుక లారీల ఓవర్ లోడ్ బాగోతం బట్టబయలైన తీరు సర్వత్రా చర్చకు దారి తీసింది.

- పట్టుకున్నారు... వదిలేశారు..

ఉమ్మడి మహదేవపూర్ ఇసుక క్వారీల నుండి లారీలు ఓవర్ లోడ్తో వస్తున్నాయనే పక్కా సమాచారంతో కాటారం పోలీసులు మంగళవారం అర్ధరాత్రి సమయంలో సుమారు 20 లారీలను పట్టుకున్నట్లు సమాచారం. సదరు క్వారీల నుంచి వచ్చిన ఇసుక లారీల వేబిల్లులు తీసుకుని పొద్దున్నే స్టేషన్ కు వచ్చి కలవాలని సదరు కాటారం పోలీస్ అధికారి హుకుం జారీ చేసినట్లు తెలిసింది. దీంతో పరోక్షంగా రేపటి వరకు సమయం ఇచ్చారని, ఇదే అవకాశమని అప్రమత్తమైన కొందరు ఇసుక లారీల డ్రైవర్లు తమ లారీల్లో ఉన్న ఎక్స్ ట్రా బకెట్ల ఇసుకనంతా పారలతో కాటారం సమీప ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడా కిందపడేయగా మాకేం కాదనే ధీమాతో మరికొందరూ అలాగే ఓవర్ లోడ్ ఇసుకను లారీల్లోనే ఉంచుకున్నారు. ఈ నేపథ్యంలో ఓవర్ లోడ్ అనుమానమున్న సుమారు 17 ఇసుక లారీలను కాటారం మండలంలోని అంకుషాపూర్ రైస్ మిల్లు వద్దకు పోలీసులు సీక్రెట్గా తరలించి వే బ్రిడ్జి కాంటాలో తూకం వేసిన తీరు చర్చనీయాంశమైంది. ఎవరికీ తెలియకుండా సుమారు 17 లారీలను అంకుషాపూర్లోని రైస్ మిల్లుకు తరలించిన పోలీసులు.. దగ్గరుండి మరీ కాంటా ఎక్కించి సవ్యంగా చూసుకోవడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా సదరు వేబ్రిడ్జి కాంటా కంప్యూటర్ ఆపరేటర్ పక్కనే ఉన్న సదరు పోలీస్ అధికారి తాననుకున్న లెక్కలను రశీదులో పొందరుపర్చుకున్న తీరు ఔరా అనిపిస్తున్నది.

చక్రం తిప్పిన ఫోర్త్ పిల్లర్

తాను నిర్వహిస్తున్న క్వారీల నుంచి వస్తున్న ఇసుక లారీలను పోలీసులు పట్టుకున్నారనే సమాచారం ఆ క్వారీలను నిర్వహకుడైన ఫోర్త్ పిల్లర్ దృష్టికి చేరింది. దీంతో అలెర్ట్ అయిన సదరు ఫోర్త్ పిల్లర్ తన ధన బలాన్ని ఉపయోగించి రాత్రి రాత్రే చక్రం తిప్పిన తీరు ఆశ్చర్యం రేకేత్తిస్తున్నది. ఉదయం కల్లా మీ లారీలు మీరు చేరుకునే చోటుకి చేరుకుంటాయని.. మీకేం కాదని అంతా తాను చూసుకున్నానని పట్టుబడ్డ లారీ డ్రైవర్లకు సదరు ఫోర్త్ పిల్లర్ భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. అనుకున్నట్లుగానే తన పలుకుబడి ఉపయోగించిన ఫోర్త్ పిల్లర్ పోలీసుల సహకారంతో సీక్రెట్ కాంటా మిషన్ ను ఆపరేట్ చేసి తన స్టామినా ఏంటో నిరూపించుకోవడం గమనార్హం. కాగా అడ్డుపడాల్సిన యంత్రాంగమే అడ్డంగా ఫోర్త్ పిల్లర్కు అనుకూలంగా తలూపడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెల నెలా సహాయం అందకపోయే సరికే లారీలను పట్టుకున్నట్లు పట్టుకుని వదిలేశారని, అంతే తప్పా ఇక్కడంతా అందరికీ "మామూళ్లే"నని స్థానికులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇలా తన ధన, రాజకీయ పలుకుబడితో ఫోర్త్ పిల్లర్ దర్జాగా అక్రమాలకు తెరలేపి లక్షల్లో దండుకుంటుండగా ఓపెన్ గానే షేర్స్ తీసుకుంటున్న సంబంధిత అధికారుల తీరుపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

పౌర సేవలో ఆత్మకూరు, చిల్పూర్ పోలీస్ బెస్ట్

- సర్వీస్ అవార్డు అందజేసిన డీజీపీ

అక్షర దర్బార్, హనుమకొండ: పౌర సేవలో ఉత్తమ సేవలు అందించినందుకు ఆత్మకూరు పోలీసులు రాష్ట్ర పోలీస్ డీజీపీ జితేందర్ చేతుల మీదుగా బెస్ట్ సిటిజన్ సర్వీస్ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు అందిస్తున్న సేవలతో పాటు విధి నిర్వహణలో చూపిస్తున్న ప్రతిభ ఆధారంగా ప్రతినెల రాష్ట్రంలో ఎంపిక చేసిన పోలీస్ స్టేషన్ కు ఉత్తమ అవార్డు అందజేయడం జరుగుతుంది. గత జూలై, ఆగస్టు మాసాలకు సంబంధించి ఉత్తమ పౌర సేవలు అందించినందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కు బెస్ట్ సిటిజన్ సర్వీస్ అవార్డుకు ఎంపిక చేస్తూ రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ సంతోష్, చిల్పూర్ ఎస్సై రాజేందర్ కు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆత్మకూరు పోలీసులను అభినందించారు.

సర్వీస్ అవార్డు అందజేస్తున్న డీజీపీ జితేందర్

ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టాలి

సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీధర్

అక్షర దర్బార్, నర్సంపేట : వైద్యం పేరుతో నర్సంపేట పట్టణంలో కొన్ని ప్రవేట్ హాస్పటల్లో చేస్తున్న దోపిడిని అరికట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం పట్టణ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం లో పట్టణ కమిటీ సభ్యుడు గడ్డమీది బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ హాస్పటల్స్ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని. వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చిన పెషేంట్ల ని నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. నిబంధనలు పాటించని ప్రైవేటు హాస్పిటళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోట అనిల్, జగన్నాధం కార్తీక్, తోటకూరి రాజేష్, నరేష్, కొండి మల్లయ్య, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హన్మకొండ శ్రీధర్

యువత కుటుంబానికి ఆసరాగా నిలవాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మంజూర్ నగర్ లో టిఫిన్ సెంటర్, చెల్పూర్ లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎస్పీ, కలెక్టర్

అక్షర దర్బార్, భూపాలపల్లి: యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా.. ఏదో ఒక పనిచే సుకుని కుటుంబానికి ఆసరాగా నిలబడాలని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుర్గం లింగమూర్తికి చెందిన మొబైల్ టిఫిన్ సెంటర్ ను జెడ్పీ సిఈవో, అదనపు కలెక్టర్ విజ యలక్ష్మీ, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఈడీ వెంకటేశర్లుతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, నాయకులు బెద్దేల తిరుపతి, కుమ్మరి తిరుపతి తదితరులు ఉన్నారు

చెల్పూర్ లో సీసీ కెమెరాలు ప్రారంభం

గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో రూ.6లక్షలతో 60 సీసీ కెమెరాలను కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ప్రతి గ్రామంలో వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, ఎన్నారైలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దొంగతనాలు, అవాం ఛనీయ ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు.

వేలం నిర్వహిస్తున్న ఎక్సైజ్ సీఐ తాతాజీ

ద్విచక్ర వాహనాలు వేలంలో రూ.3,67,084 ఆదాయం

అక్షర దర్బార్, పరకాల: పరకాల ఎక్సైజ్ స్టేషన్ లో బుధవారం నిర్వహించిన వేలం పాటలో 16 ద్విచక్ర వాహనాలు వేలం వేయడం జరిగింది. ఈ ద్విచక్ర వాహనాల విలువ ఎంవిఐ నిర్ణ యించిన ప్రకారం 1,95,000 కాగా వేలం లో 3,67,084 ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎక్సైజ్ ఎస్సై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణ దానం

37వ సారి రక్తదానం చేసిన పానుగంటి విష్ణువర్ధన్

అక్షర దర్బార్/కేసముద్రం: ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆప్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. బుధవారం కేసముద్రం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్లో సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పానుగంటి విష్ణువర్ధన్ 37వ సారి రక్తదానాన్ని చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువకులు రక్తదా నమే కాకుండా అవయవదానం చేయడానికి ముందుకురావా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రవి చందర్ రెడ్డి, సాయి కృష్ణ, మాధవపెద్ది వెంకటరెడ్డి, నూకల యశ్వంత్, గుగులోతు వీరు నాయక్, రాజేష్, గౌర్రె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేస్తున్న విష్ణువర్ధన్

వినయ్ భాస్కర్ నిబద్ధత గల నాయకుడు

- ఆయన ఓటమి ఆశ్చర్యానికి గురిచేసింది
- మనం చేసింది చెప్పుకోలేదు..
- వాళ్లు చేయని దానికి క్రెడిట్ తీసుకుంటున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- హన్మకొండ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్ లో సమావేశం

మాట్లాడుతున్న కేటీఆర్

అక్షరదర్బార్, హన్మకొండ: చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోవడం వల్లే ఎన్నికల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. వినయ్ భాస్కర్ నిబద్ధత గల నాయకుడని, తెల్లారి లేస్తే ప్రజలకు అందుబాటులో ఉండే ఆయన ఓడి పోవటం తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. తెలంగాణ భవన్లో హన్మకొండ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణలోనే అతి పెద్ద హాస్పిటల్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్, వరంగల్‌కు ఐటీ కంపెనీలను మనమే తెచ్చామని.. అయినా దాన్ని చెప్పుకోలేకపోయామని అన్నారు. వరంగల్‌లో మనం పూర్తి చేసిన కాల్వ విషయంలో సిగ్గులే కుండా ఇప్పుడున్న ఎమ్మెల్యే పాలాభిషేకాలు చేయిం చుకుంటున్నాడని ఎద్దేవ చేశారు. మనం చేసింది చెప్పుకోలేదు.. కానీ వాళ్లు చేయనిదానికి క్రెడిట్ తీసుకుంటున్నారని అన్నారు. దేశంలో అత్యధి కంగా జీతాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగులు మనకు దూరమయ్యారు.. దేశంలోనే అత్యధిక ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పినప్పటికీ అవతల వారి మాటలు నమ్మి యువత దూరమైందన్నారు. తప్పుడు ప్రచారాల కారణంగా మనకు దగ్గరగా ఉన్న వర్గాలు దూరమయ్యాయని కేటీఆర్ అన్నారు. ఓటమి కూడా మంచిదేనని, గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుందని, చిట్టి నాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలుస్తుందని కేటీఆర్ అన్నారు.

బల్దియా సిగలో మరో మణిహారం

- నైబర్ హుడ్ ఛాలెంజ్ పోటీలో ఎక్సలెన్స్ సర్టిఫికేట్
- బెంగళూరు, ఇండోర్, జబల్ పూర్, కొచ్చితో పాటు జీడబ్ల్యూఎంసీకి దక్కిన స్థానం
- ఎక్సలెన్స్ సర్టిఫికేట్ దక్కడంపై మేయర్ సుధారాణి హర్షం

అక్షరదర్బార్, హన్మకొండ: బల్దియా సిగలో మరో మణిహారం చేరింది. నైబర్‌హుడ్ ఛాలెంజ్ పోటీలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎక్సలెన్స్ సర్టిఫికేట్ దక్కింది. కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి గృహ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో సమావేశం జరిగింది. ఇందులో స్మార్ట్ సిటీ నగరాలకు సంబంధించి మూడు సంవత్సరా లుగా నిర్వహిస్తున్న నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ (ఎన్ ఎన్ సి) పోటీల్లో ఇతర నగరాలతో పోటీపడి ఉత్తమ ప్రదర్శన కనబర్చిన తొలి 5 నగరాలకు కేంద్ర మంత్రిత్వ శాఖ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ అందజేసినట్లు బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. పోటీల్లో బెంగళూరు, ఇండోర్, జబల్పూర్, కొచ్చి నగరాలతోపాటు వరంగల్ మహా నగరానికి చోటు దక్కింది. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ మిషన్ డైరెక్టర్ రాహుల్ కపూర్ చేతుల మీదుగా ఎక్సలెన్స్ సర్టిఫి కేట్ (అవార్డు) స్వీకరించినట్లు ఎస్ఈ తెలిపారు.ఈసందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ రావడానికి కృషి చేసిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్, ఇంజినీరింగ్ అధికా రులను అభినందించారు. సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ నగరా నికి రావడం మనందరికీ గర్వకారణం అన్నారు. దేశవ్యా ప్తంగా 5 నగరాల్లో బల్దియాకు చోటుదక్కిందని, ఫేజ్-2లో భాగంగా నగరంలో మరికొన్ని పార్కులను అభివృద్ధి చేయ డానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేసే అవకాశం ఉన్నట్లు మేయర్ తెలిపారు.

ఉద్యమకారుల డిమాండ్లు నెరవేర్చాలి

నినాదాలు చేస్తున్న సమితి నాయకులు

అక్షర దర్బార్చ, నర్సంపేట: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల హక్కుల పోరాట సమితి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారంతెలంగాణ ఉద్యమ కారుల హక్కుల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్య ములో తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమకారులకు రావాల్సిన హక్కల గురించి తెలంగాణ ఉద్యమ పోరు బిడ్డలు నర్సంపేట డివిజన్ ఆర్డీఓకి వినతిపత్రం అందచే శారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజముల ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, ప్రతి ఉద్యమకారునికి నెలకు 25 వేల పెన్షన్ సౌకర్యం, ప్రభుత్వ గెజిట్ తో ప్రశంసా పత్రాలు,రైలు పాసుల సౌకర్యం కల్పించాలని కోరారు ప్రభుత్వం వెంటనే ఉద్యమకారుల డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దార్ల రమాదేవి, మచ్చిక నర్సయ్య గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, బైరి తిరుపతి రెడ్డి,, బోళ్ల స్వామి, పులిగిల్ల యాదగిరి, పల్నాటి సాంబయ్య, దుగ్గి రాజు, వేల్పుల సురేష్, గాండ్లోజు భాస్కర్ దోనాల రవి పెండ్యాల కృష్ణ దార్ల చంద్రమ్మ రచ్చ రఘు పొన్నం రజిత మేడిద రవి వాసం సాంబయ్య వడ్లపెల్లి శ్రీనివాస్ దొంగల సురేష్ తదితరులు పాల్గొన్నారు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

నిప్పు కణిక ఐలమ్మ

- చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపాలన
- మహిళా విశ్వవిద్యాలయానికి వీర వనిత పేరు: మంత్రి సీతక్క
- ఏటూరునాగారంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

అక్షరశక్తి, ఏటూరునాగారం: భూమి , భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక వీర వనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ లో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీతక్క హాజరై మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడలాడిరచిన ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగించాలని అన్నారు. హైదరాబాద్ సంస్థానంలో రజాకార్లు, దొరలు, జాగీరుదార్లు, పేదలు, బడుగుబలహీనవర్గాలపై దాడులు చేస్తూ క్రూరంగా ప్రవర్తించి ప్రజలను ఘోసపెట్టారని ఈ పరిస్థితుల్లో విస్నూరు రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జన్యాలను ఎదురించిన ఐలమ్మ సాయుధ పోరాటాన్ని నడిపిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టారని, అదే విధంగా ఐలమ్మ మనమరాలు శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి గౌరవించారన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పాలన కొనసాగిస్తామని సీతక్క అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతోపాటు రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో కలిసి అల్పాహారం

వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ దివాకరతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థినులతో మాట్లాడి వసతి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి, కలెక్టర్ విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. హాస్టల్లో ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డును (డైనింగ్ హాల్) నిర్మిస్తే అల్పాహారం, భోజనం చేసేందుకు అనువుగా ఉంటుందని దసరా సెలవుల్లో షెడ్ నిర్మించాలని మంత్రి ఆదేశించారు. ఏమైనా మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నట్లయితే కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో ఏటీడీవో దేశిరాం, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి బానోత్ లక్ష్మణ్, డీవీహెచ్ ఓ కొమురయ్య, డీడబ్ల్యూవో ఇంచార్జీ శిరీష, డీపీవో దేవ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యమం కోసమే రాజీనామా..

బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన ఎంపీ మల్లు రవి

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసమే తాను ఎంపీ పదవికి రాజీనామా చేశానని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తెలిపారు. రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య నిన్న తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇవాళ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి ఆర్ కృష్ణయ్య నివాసంలో భేటీ అయ్యారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కృష్ణయ్యను ఆహ్వానించారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. బీసీలకు రాజ్యాధికారం వస్తే.. అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. బీసీ ఉద్యమం ద్వారా.. దేశంలో ఎక్కడా లేనన్ని తెలంగాణ, ఏపీలో గురుకుల హాస్టల్స్ ఏర్పడ్డాయని తెలిపారు. ఉద్యమాల ద్వారానే ఇవి సాధించుకున్నామని తెలిపారు. జగన్ నా కమిట్ మెంట్ గుర్తించి రాజ్యసభ అవకాశం ఇచ్చారన్నారు. పార్టీలకతీతంగా ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించుకొని రాజీనామా చేసినట్లు కృష్ణయ్య తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

అక్షర దర్బార్, తొర్రూరు: పట్టణ కేంద్రానికి చెందిన మంగళపల్లి పరుశురాములుకు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాదులోని కాకతీయ హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ చేయించుకున్నాడు. పేద కుటుంబం ఆస్పత్రి ఖర్చు లేక ఇబ్బంది పడడంతో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు సామల స్వాతి రెడ్డి తన వంతు సాయంగా రూ.15 వేలు, తొర్రూరు మండల జనసేన పార్టీ నాయకులు పల్లెర్ల రమేష్, దేవరకొండ రజనీకాంత్, వస్తం లక్ష్మణ్, జక్కుల శంకర్, గట్ల సతీష్, కొండలు, ఉమేష్, జలకం శివ, చింతల మధు, బజ్జూరి రాజు, బైరి సందీప్, పోరండ్ల సందీప్, జలకం రాజు, మారోజు రాజశేఖర్, రాజశేఖర్ యాదవ్, ఆకారపు సురేష్, చింతల సందీప్, జలకం నరేష్, గద్దల అశోక్ సహాయార్థం రూ.10 వేలు, మొత్తం రూ.25 వేల రూపాయలు జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ చేతుల మీదుగా పరుశురాములు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వెల్తూరి నగేష్ మాట్లాడుతూ..పేద కుటుంబాలకు జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. పేద బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.

దూసుకొస్తున్న బుల్డోజర్లు..

మూసీ ఆక్రమణలపై హైడ్రా ఫోకస్..

- ఇప్పటికే 1350 ఇళ్లకు నోటీసులు..
- వారాంతంలో భారీగా ఆక్రమణల కూల్చివేత
- హైడ్రాకు అదనంగా సిబ్బంది కేటాయింపు
- మూసీ నిర్వాసిత ప్రాంతాలకు అధికారులు
- ఆక్రమణల వివరాల సేకరణ.. ఇళ్లను ఖాళీ చేయించేలా చర్యలు
- నిర్వాసితులకు డబుల్ బెడ్ రూం కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

అక్షరదర్బార్, హైదరాబాద్: హైడ్రా బుల్డోజర్లు ఈసారి మూసీవైపు దూసుకెళ్లనున్నాయి. ఈ వారాంతంలో మూసీ ఆక్రమణల కూల్చివేతలపై హైడ్రా దృష్టిసారించింది. శని, ఆదివారాల్లో భారీగా ఆక్రమణలను కూల్చివేయనున్నట్లు తెలుస్తోంది. ఆ రెండు రోజుల్లో కూల్చివేతలు పూర్తి చేసేలా హైడ్రా టార్గెట్ నిర్దేశించుకుంది. డే అండ్ నైట్ కూల్చివేతలు చేసేలా హైడ్రాకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు.

గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్ లో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీచేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. ఈక్రమంలోనే బుధవారం మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో మూసీ నిర్వాసితుల ప్రాంతాలకు ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు వెళ్లారు. మూసీ ఆక్రమణల వివరాల సేకరణను రెవెన్యూ, హైడ్రా అధికారులు ప్రారంభించారు. వారం రోజుల్లో ప్రజలను ఒప్పించి ఇళ్లను ఖాళీ చేయించేలా చర్యలు చేపట్టారు.

నిర్వాసితులకు డబుల్ బెడ్రూం..

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా ఆక్రమణలు తొలగించాలని నిర్ణయించిన క్రమంలో నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు మూసీ పరీవాహక ప్రాంతంలో పదివేల కుటుంబాలున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సంఖ్య మరింతగా ఉంటుందని.. సుమారు 16 వేల కుటుంబాలుండొచ్చని అంచనా వేస్తున్నారు. వీళ్లందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలన్న సీఎం ఆదేశాలతో యంత్రాంగం రంగంలోకి దిగింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, అధికారుల బృందం నుంచి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. తొలి విడతలో రివర్ బెడ్‌లోని 1600 ఇళ్లను తొలగించే ప్రక్రియ వెంటనే మొదలుకానుంది. తర్వాత బఫర్ జోన్‌లోని నిర్మాణాలను తొలగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- మహిళా సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- జనగామలో చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య 8వ వార్షిక మహాసభ

ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ప్రారంభిస్తున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య

అక్షరదర్బార్, జనగామ: మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధించినప్పుడే సాధికారత సాధ్యపడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య 8వ వార్షిక మహాసభకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపీ కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతీ మహిళా స్వశక్తితో ఆర్థిక పురోగతి సాధించాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న బ్యాంక్ లింకేజీ, పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగానే కాదు ఆరోగ్యపరంగా కూడా బలంగా ఉండాలని తెలిపారు. మహిళలు ఒకరి పై ఆధారపడకుండా ఎవరికీ వారు స్వశక్తితో ఆర్థిక స్వేచ్ఛను కలిగి ఉండాలని అప్పుడే మనకంటూ గుర్తింపు ఉంటుందని వెల్లడించారు. మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్, డీఆర్డీఏ వసంత, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేను కాదు..

- భుజాలు తడుముకుంటున్న కార్యదర్శులు.
- కొందరు అందుబాటులో ఉండటం లేదని జనం మండిపాటు
- సమీక్ష సమావేశంలో కార్యదర్శుల తీరుపై ఎమ్మెల్యే అసహనం

అక్షరదర్బార్, పరకాల: పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై 'పైసలిస్తేనే పని!' శీర్షికన 'అక్షరదర్బార్' పత్రికలో ప్రచురితమైన కథనం కలకలం సృష్టించింది. పరకాల, నడికూడ మండలాల్లోని గ్రామాల్లో ప్రజలు ఆసక్తిగా చర్చించుకున్నారు. ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులు నేనంటే నేను కాదని ఒకరికొరు భుజాలు తడుముకుంటుండటం పల్లెల్లో సర్వత్రా చర్చనీయాంశమైంది. పరకాల సమగ్ర అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పలు సూచనలు చేస్తుంటే అధికారులు మాత్రం ఆ సమీక్ష సమావేశాల అనంతరం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటం, ఎమ్మెల్యే సూచనలను పెడచెవిన పెడుతుండటం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. ఎమ్మెల్యే రేవూరి ఈ నెల 12న పరకాల, నడికూడ మండలాల్లో పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పటంతో పాటు ఆయన కార్యదర్శుల పనితీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వంలోని పెద్దలు చెబుతుండటం, స్థానిక ఎమ్మెల్యే కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నా పరకాల, నడికూడ మండలాల్లోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తమ వైఖరి మార్చుకోపోవటం, కొందరు ప్రజలకు అందుబాటులో ఉండకపోవటం, పనుల కోసం సతాయిస్తుండటాన్ని జనం నిరసిస్తున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో పంచాయతీలకు పాలకవర్గాలు లేని నేపథ్యంలో కార్యదర్శులు అన్నీ తామై అభివృద్ధిలో భాగస్వాములవుతూ ప్రజల మన్ననలు పొందాల్సిన అవసరం ఉంది.

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

జీవో.25ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

ఉద్యోగుల జేఏసీ మండల అధ్యక్షుడు భూక్య రామోజీ నాయక్

అక్షర దర్బార్, గూడూరు : రేషనలైజేషన్, వర్క్ అడ్జెస్టుమెంట్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 25 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మనుగడకు గొడ్డలి పెట్టులాంటిదని, దీని వల్ల ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అవుతాయని ఉద్యోగుల జేఏసీ మండల అధ్యక్షుడు భూక్య రామోజీ నాయక్ అన్నారు. బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో భాగంగా భోజన విరామ సమయంలో జీవో 25కు వ్యతిరేకంగా ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామోజీ నాయక్ మాట్లాడుతూ.. జీవో25 ప్రకారం విద్యార్థి, ఉపాధ్యాయుల నిష్పత్తి శాస్త్రీయంగా లేదని, ప్రభుత్వం వెంటనే జీవోను ఉపసంహరించుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. లేదంటే మున్ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మాలోతు కోటియా నాయక్, వివిధ ఉద్యోగ సంఘాల బాధ్యులు గోవర్ధన్, నాగరాజు, రవి, వీరన్న, మధు, శంకర్ నాయక్, బాలు నాయక్, జోత్స్న రెడ్డి, అనిత రెడ్డి, భవాని, నవత, మమత, విజయ్, విద్యాసాగర్, సత్యనారాయణరెడ్డి, ఇద్దయ్య, జోస్ఫిన్, శోభారాణి, వాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం

- జిల్లా జడ్జి పి.నారాయణ బాబు
- కోర్టులో స్వచ్ఛ్ హై సేవా కార్యక్రమం

పచ్చదనం పరిశుభ్రతలో పాల్గొన్న జిల్లా జడ్జి

అక్షర దర్బార్,భూపాలపల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛ్ హై సేవా కార్యక్రమంలో జడ్జి పాల్గొని కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ క్లీన్ ఇండియా మిషన్ లో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమం అక్టోబర్ ఒకటి వరకు జిల్లా కోర్టు ప్రాంగణాల్లో జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ గౌరవనీయులు కే. జయరాం రెడ్డి , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు ఎన్. రామచంద్రా రావు , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కూనూరి సురేష్ , ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్ , న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్ , లతీఫ్ , సంగేమ్ రవీందర్, ఆరేళ్ళ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ లు ప్రారంభించిన ఎమ్మెల్యే

కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అక్షర దర్బార్,తొర్రూరు : పట్టణ కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్, చర్లపాలెం పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన 12 కంప్యూటర్ ల్యాబ్ లను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, తొర్రూరు హెచ్ఎం జెల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు కంప్యూటర్ విద్యపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రెండు పాఠశాలలకు 12 కంప్యూటర్ ల్యాబ్ లను అందించిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణ పాడిశేటికి విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఫణికుమార్ సింహాద్రి, ప్రముఖ వ్యాపారవేత్త, ఫౌండేషన్ సభ్యుడు అమూల్య రెడ్డి, ప్రముఖ ఆహార నిపుణులు ఉత్తర శ్రావణ్, ఫౌండేషన్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ వంశీ కచం, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజర్ జిడ్డు సూర్య, టిపిసిసి మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నాగిరెడ్డి. మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

27న యోగా టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

అక్షర దర్బార్, భూపాలపల్లి: వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు,భూపాలపల్లి జిల్లాల్లోని ఆయుష్ ఆరోగ్య కేంద్రాల్లో యోగా శిక్షకుల నియామకం చేపడుతున్నట్లు ప్రాంతీయ ఆయుష్ శాఖ ఆర్ డీడీ ప్రమీలాదేవి, ఆయుష్ జిల్లా ఇన్చార్జి డా.తనుజారాణి తెలిపారు.యోగా టీచర్ల నియా మకానికి ఈ నెల 27న వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలను https://ayush.telangana.gov.in/ వెబ్ సైట్ లో చూడొచ్చని పేర్కొన్నారు.